క్లుప్తంగా

సబ్సిడీపై గడ్డి విత్తనాలు

చిట్వేలి : చిట్వేలి, పెనగలూరు మండలాలకు 500 కేజీల చొప్పున 1000 కేజీల సీఎస్‌హెచ్ 24ఎంఎఫ్ హైబ్రిడ్ గడ్డి విత్తనాలు మంజూరయ్యాయని చిట్వేలి ప్రాంతీయ సహాయ సంచాలకులు ఏడీ వరప్రసాద్ సోమవారం తెలియజేశారు. కేజీ విత్తనాలు రూ. 92లు కాగా 75 శాతం సబ్సిడీ పోను రైతులకు కేజీ రూ.23లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. గడ్డి విత్తనాలు అవసరమైన పాడి రైతులు స్థానిక పశువైద్య సిబ్బందిని సంప్రదించాలని ఏడీ వరప్రసాద్ సూచించారు.

దెబ్బతిన్న పైప్‌లైన్


వృథాగా పోతున్న తాగునీరు

సిద్దవటం : మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని మాధవరం-2 గ్రామ సచివాలయం వెనుక వైపు తాగునీటి పైప్‌లైన్ దెబ్బతింది. దీంతో గత 20 రోజులుగా నీరు వృథాగా పోతోందని పంచాయతీ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ లీకేజీ కావడంతో ఎగువన ఉన్న గ్రామాలకు తాగునీరు సరిగా అందడంలేదని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి చేపూరి లక్ష్మీనరసయ్యను వివరణ కోరగా గ్రామ పంచాయతీలో నిధులు లేవని, సమాచారాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపడతామని తెలిపారు.

సాయినాథుని గ్రామోత్సవం


గ్రామోత్సవంలో సాయినాథుని ఉత్సవమూర్తి

పుల్లంపేట : మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై వెలసిన సాయినాథునికి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, ప్రత్యేక అలంకారంతో గుర్రపు విన్యాసాలు, చక్కభజన, కోలాటాలు నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయండి

ఓబులవారిపల్లె : రైల్వేకోడూరు నియోజకవర్గ కేంద్రంలో రేపు బుధవారం మధ్యాహ్నం నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బస్సు యాత్ర కార్యక్రమం రైల్వేకోడూరు పట్టణంలో మధ్యాహ్నం 12 గంటలకు రాజ్ కన్వెన్షన్ వద్ద భోజనాలు అనంతరం 1 గంటకు ర్యాలీగా టోల్‌గేటు వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వవిప్ కొరముట్ల, రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డి, మంత్రులు, ముఖ్య నాయకులు హాజరుకానున్నారని తెలియజేశారు. మండలంలోని వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలిరావాలని ఆయన కోరారు.

చెత్త సేకరణ వాహనాలు ప్రారంభం


వాహనాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్

రైల్వేకోడూరు అర్బన్ : చెత్త సేకరణకు ఉప సర్పంచ్ తోట శివసాయి రెండు వాహనాలను వితరణ చేయడం అభినందనీయమని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం పట్టణంలో ఉప సర్పంచ్ కార్యాలయం వద్ద అందించిన వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని, పట్టణ పరిశుభ్రతను దృష్టిలో పెట్టుకుని ఉప సర్పంచ్ శివసాయి తన తండ్రి శ్రీనివాసులు జ్ఞాపకార్థంగా చెత్తసేకరణ వాహనాలను అందించడం గొప్ప విషయన్నారు. కాగా రెండు చెత్త సేకరణ వాహనాలకు రూ.10 లక్షలు ఖర్చయినట్టు ఉప సర్పంచ్ చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ముప్పాల హేమనవర్మ, తోట సుబ్రమణ్యం సాయి, సుధాకర్‌రాజు, వైఎస్ అన్వర్‌బాషా, సీహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

మదనపల్లె సిటీ : రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా ఆస్పత్రి బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరావతమ్మ అన్నారు. స్థానిక జిల్లా ఆస్పత్రిలో నూతన ఆంగ్ల సంవత్సరాది పురస్కరించుకుని వెల్‌విషర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 44 మంది రక్తదానం చేశారు. వారికి తిరుమల లడ్డూలను అందజేశారు. కార్యక్రమంలో వెల్‌విషర్స్ నిర్వాహకులు గిరీష్, సభ్యులు విజయ్, రెడ్డిశేషు, మురళీకృష్ణ, హరిబాబు, జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఆశయాలతో.. సరికొత్త ఆకాంక్షలతో..

- నూతన యేడులోకి అడుగుపెట్టిన ప్రజలు
- దైవానుగ్రహం కోసం ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- అన్నదానం నిర్వహించిన ఆలయ కమిటీలు


సంబేపల్లె: మోటకట్ల శివాలయంలో స్వామి దర్శనార్థం క్యూ లైన్‌లో భక్తులు


రాయచోటి టౌన్: వీరభద్ర స్వామి సన్నిధిలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు

రాజంపేట టౌన్ : కొత్త ఏడాది రోజున అందరిలోను ఉత్సాహం ఉరకలేసింది. అంతా మంచే జరుగుతుందన్న కొంగొత్త ఆశలు అందరిలోను కనిపించి వారిలో ఆనందం తొణికిసలాడింది. గత ఏడాది చోటు చేసుకున్న బాధలను, విషాద సంఘటనలను మరచిపోయారు. నూతన సంవత్సరం సందర్భంగా అందరి మోముల్లోను ఏదో తెలియని ఉత్సాహం, ఆనందం వెల్లివిరిసింది. కొత్త ఏడాదంతా ఆనందంగా సాగిపోవాలన్న ఆశతో ప్రజలు సోమవారం న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరగాలిని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. ప్రధానంగా పట్టణంలోని కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి నగర్‌లో వెలసి ప్రసిద్ధిగాంచిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. చర్చిల్లో క్రైస్తవులు, విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, వాగ్దానాలను తీసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

రాయచోటి టౌన్ : నూతన సంవత్సరం సందర్భంగా రాయచోటిలోని ఆలయాలతోపాటు రూరల్ పరిధిలోని అన్ని ప్రధాన అలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం ఉదయం వీరభద్రస్వామి ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పాలంరెడ్డి విజయ, ఈఓ డివి రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో వీరభద్రస్వామి ఆలయంలోని వినాయకుడు, అఘోరలింగేశ్వరుడు, శ్రీ వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో ఆలయ ధర్మకర్త డాక్టర్ బయారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సాయినాధుడికి విశేష పూజలు నిర్వహించారు. పాత రాయచోటిలో వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో స్వామివారు అలంకరణలో దర్శనమిచ్చారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : మండలంలోని పలు ఆలయాలలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు పోటెత్తారు. ప్రధానంగా మోటకట్ల వెంకట శివసాయి ఆలయం, తిరుమలరాయి గుట్టపై వెలసిన వెంకన్న, అడివికొమ్మపల్లి శ్రీనివాసులు, గుట్టపల్లి అంజన్న, సంబేపల్లి పసుపతినాథ ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలు ఆలయాల వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు భజనలు నిర్వహించారు.

చిట్వేలిలో..

చిట్వేలి : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండలంలోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక శివాలయం, గండ్లవారిపల్లి స్థంబాల రాయుడు, కెఎస్ అగ్రహారంలో శ్రీ వెంకటేశ్వర స్వామి, మూలరోడ్డు శివాలయం, నక్కలపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుడ్లవారిపల్లి ఆలయం వద్ద గట్టుమీదపల్లికి చెందిన మన్నూరు వెంకటేశ్వర్లు, ఆయన సతీమణి వెంకట సుబ్బమ్మలు మధ్యాహ్నం అన్నదానం చేశారు. చెక్క భజన వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మండల ప్రజలంతా సంతోషంగా పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


రాజంపేట టౌన్: అలంకరణలో వినాయకుడు


చిట్వేలి: గుడ్లవారిపల్లి ఆలయం వద్ద అన్నదానం


రాయచోటి టౌన్: భక్తులకు దర్శనమిస్తున్న భద్రకాళి

జెడ్పీ చైర్మన్ ఆకేపాటికి శుభాకాంక్షల వెల్లువ


ఆకేపాటిని సత్కరించిన నాయకులు

రాజంపేట టౌన్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డికి ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకుల మండలంలోని ఆకేపాటి ఎస్టేట్‌కు పెద్దఎత్తున తరలివచ్చి ఆయనకు బొకెలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన వారికోసం అల్పాహారం, భోజనం ఏర్పాటు చేశారు. కొత్త ఏడాది ప్రజలందరికి సుఖ సంతోషాలు తెచ్చి పెట్టాలని ఆకేపాటి ఆకాంక్షించారు.

పోలా కార్యాలయంలో..


పోలాకు శుభాకాంక్షలు తెలుపుతున్న మురళీరెడ్డి

స్థానిక కాకతీయ విద్యా సంస్థల ప్రాంగణంలోని పోలా కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డిని వివిధ శాఖల అధికారులు, అనధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతిపక్షాలు ఏకమైనా గెలుపు వైఎస్సార్‌సీపీదే!

- ప్రతి గడపకు జగనన్న చేసిన మేలు
- అధికార భ్రమలో ప్రతిపక్షాలు పగటికలలు
- రాజంపేట ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి


ఎమ్మెల్యేను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

రాజంపేట : మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని రాజంపేట శాసనసభ్యుడు మేడా వెంకట మల్లికార్జునరెడ్డి అన్నారు. సోమవారం మేడా భవన్‌లో నూతన సంవత్సర వేడుకలను పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారుల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ఏకమైన ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి తిరిగి పట్టం కట్టాలనుకుంటున్నారన్నారు. కానీ టీడీపీని అధికారంలోకి తేవాలని ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాయన్నారు. ప్రజల దృష్టిలో ఎల్లో మీడియాపై సరైన సదభిప్రాయం లేదని, ప్రభుత్వం చేస్తున్న మంచిని కూడా చెడుగా చూపిస్తున్నారన్నారు. దీంతో ప్రతిపక్షాలు అధికారం వస్తుందని పగటికలలు కంటున్నాయని ఎద్దేవా చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్న రీతిలో సంక్షేమ పాలన అందించారన్నారు. అందుకే దేశంలోనే మోడల్ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడబడుతున్నారన్నారు. ఈ యేడాదిలో జరిగే ఎన్నికల్లో ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలని కోరారు. అంతకుముందు న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఎమ్మెల్యేను గజమాలలు వేసి, శాలువాలు కప్పి, బొకేలు అందచేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజంపేట టౌన్, రూరల్, వీరబల్లి, సుండుపల్లె, సిద్దవటం, ఒంటిమిట్ట, నందలూరు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, పట్టణ ప్రముఖులు, సేవాసంస్థలు, పోలీసు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన వైఎస్సార్‌సీపీ మండల కమిటీలు

రాయచోటి టౌన్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల / క్లస్టర్ పార్టీ కమిటీలను నియామకం చేశారు. ఈ మేరకు సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. రాయచోటి అసెంబ్లీ పరిధిలో ఎంపికైన వారి వివరాలు.. పార్టీ చిన్నమండెం మండల అధ్యక్షురాలిగా పి.సుధామాధవి, ఉపాధ్యక్షులుగా గోవర్ధన్‌రెడ్డి, ఎం.ముసల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎం.రెడ్డివరప్రసాద్, ఎస్. సలీమ్, జి.సాయి పీర్, ట్రెజరర్‌గా కె. రెడ్డెప్ప, సెక్రటరీలుగా కె. మహమ్మద్ షరీఫ్, కె. రమేష్, లోకేష్‌కుమార్‌రెడ్డి, గౌస్ సాహెబ్, దామోదరలను నియమించారు.

గాలివీడు మండల అధ్యక్షులుగా ఎం.యదుభూషణ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మూడె సోనీ కుమార్ నాయక్, కె. వెంకట్రాద్రి, జనరల్ సెక్రటరీలుగా ఎం.ఈశ్వర్‌రెడ్డి, నాగేశ్వరమ్మ, ఎస్. జమీల్, ట్రెజరర్‌గా బివిఎస్ పరుశురాం, సెక్రటరీలుగా గంపా అమర్, బి.హనుమా నాయక్, పి.భూపతి రెడ్డి, బి.యోగాంజుల రెడ్డి, ఎం.అబ్దుల్ రహిమాన్‌లను ఎంపిక చేశారు.

లక్కిరెడ్డిపల్లె మండల అధ్యక్షులుగా మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పెద్దిరెడ్డి శ్రీరాంరెడ్డి, సయ్యద్ అమర్, జనరల్ సెక్రటరీలుగా ముమ్మబోయిన ఓబిలేసు, సుబ్బరాయుడు, ఎస్. చాన్‌బాషా, ట్రెజర్‌లుగా గండ్లూరి అలీబాష, పచ్చిపాల ధర్మారెడ్డి, అబ్దుల్ నబీ, బెల్లా విశ్వనాథరెడ్డి, సునిల్ యాదవ్, రాచరాయుడులను నియామకం చేశారు. రామాపురం పార్టీ మండల అధ్యక్షులుగా గడికోట జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె. ఆదినారాయణరెడ్డి, బొమ్మిశెట్టి వెంకటేష్, జనరల్ సెక్రటరీలుగా బి.రాజారెడ్డి, ఎం.ఆంజనేయులు, జిలాన్, ట్రెజరర్‌గా శ్రీధర్‌రెడ్డి. సెక్రటరీలుగా డి.నారాయణ, ఎం.భక్తకుమార్, జి.అమృత నాయుడు, బి.రామాంజనేయులు, ఎం.రెడ్డెయ్యలను ఎంపిక చేశారు.

రాయచోటి రూరల్ మండల అధ్యక్షులుగా పోలు వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.సుబ్రహ్మణ్యం, బి.ఈశ్వర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎస్. నాగేశ్వరావు, ఎ.ప్రతాప్‌రెడ్డి, కె.రామచంద్రారెడ్డి, ట్రెజరర్‌గా టి.రమేష్‌రెడ్డి, సెక్రటరీలుగా కె.వెంకటరమణరెడ్డి, ఎం.వెంకట్రామిరెడ్డి, టి.వెంకటసుబ్బారెడ్డి, ఈ.భాస్కర్, టి.గంగిరెడ్డిలను నియమించారు.

రాయచోటి పట్టణ అధ్యక్షులుగా రియాజుర్ రహిమాన్, ఉపాధ్యక్షులుగా అయ్యవార రెడ్డి, ఇస్సాక్‌బాషా, జనరల్ సెక్రటరీలుగా ఖదీరుల్లా, గాజుల మహమ్మద్ అర్షద్, జావీద్ హుస్సేన్, ట్రెజరర్‌గా సైపుల్లా, సెక్రటరీలుగా సుగవాసి శ్యామ్, వెంకట్రామిరెడ్డి, సాదక్ అలీ, సరవాణి యూసుఫ్ ఖాన్, రహంతుల్లాలను ఎంపిక చేశారు.

సంబేపల్లె మండల అధ్యక్షులుగా నాగిరెడ్డిగారి ఉదయ్‌కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వందాడి వెంకటరమణ రెడ్డి, జి.వెంకటరమణ, జనరల్ సెక్రటరీలుగా కె. శ్రీధర్‌రెడ్డి, డి. నాగభూషణ్‌రెడ్డి, డి. కిశోర్ కుమార్‌రెడ్డి, ట్రెజరర్‌గా వై.బ్రహ్మానందరెడ్డి, సెక్రటరీలుగా కెవి రమణారెడ్డి, ఎస్.భాస్కర్‌రెడ్డి, పలవలి మురళీమోహన్‌కుమార్‌రెడ్డి, సాధు అన్నారెడ్డి, ఎం.వెంకటరమణలను ఎంపిక చేశారు. వీరితో ప్రతి మండలంలో 15 మంది సభ్యులుగా నియమించారు.

నియామకమైన రాజంపేట వైఎస్సార్‌సీపీ మండల కమిటీలు

రాజంపేట : రాజంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల కమిటీలు ఏర్పాటు చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి.

రాజంపేట పట్టణ అధ్యక్షుడిగా జె.వెంకటకృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులుగా షామీర్‌బాషా, అశోక్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా రెడ్డిమాసి రమేష్‌నాయుడు, మధు, చిట్వేలి జ్యోతి కృష్ణయాదవ్, కోశాధికారిగా కొండపల్లె రెడ్డయ్య ఆచారి, కార్యదర్శులుగా చెంగల శివప్రసాద్‌గౌడ్, హుస్సేన్‌బాబు, ముమ్మడి నాగరాజు, రెడ్డయ్య, మహేష్‌లు ఎన్నికయ్యారు.

రాజంపేట రూరల్ అధ్యక్షుడిగా బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, ఉపాధ్యక్షులుగా వరదరాజు, శివయ్య, ప్రధాన కార్యదర్శులుగా కిషోర్ చౌదరి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, కోశాధికారిగా రామ్మోహన్‌రాజు, కార్యదర్శులుగా నాగరాజు నాయుడు, వెంకటేశ్, సుబ్రమణ్యం, కమలాకర్, శ్రీహరి లు ఉన్నారు.

సిద్దవటం మండల అధ్యక్షుడిగా నీలకంఠారెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకటసుబ్బయ్య, మల్లికార్జున, ప్రధాన కార్యదర్శులుగా సుబ్బారెడ్డి, నిత్యపూజయ్య, కొప్పం సబ్బారెడ్డి, కోశాధికారిగా బుసి వెంకటరామిరెడ్డి, కార్యదర్శులుగా జి.ఎల్లారెడ్డి, ఎల్లయ్య యాదవ్, మేరువ వెంకటకృష్ణయ్య, అరవ నారాయణరెడ్డి, షేక్ నయాబ్ రసూల్‌లు నియమితులయ్యారు.

టి.సుండుపల్లె అధ్యక్షుడిగా ముప్పిరెడ్డి రామస్వామి రెడ్డి, ఉపాధ్యక్షులుగా చంద్రనాయక్, ఆదాం ఖాన్, ప్రధాన కార్యదర్శులుగా బలరాంరాజు, సరోజ నాయక్, అముత్యనాయుడు, కోశాధికారి కృష్ణంరాజు, కార్యదర్శులుగా సైమన్, రాజు, రమేష్, రమణ (మాజీ ఎంపీటీసీ), శివశంకర్‌రెడ్డిలను నియమించారు.

వీరబల్లి మండల అధ్యక్షుడిగా కె.ఉమామహేశ్వర రాజు, ఉపాధ్యక్షులుగా రవిశంకర్, అమర్నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా జయచంద్రారెడ్డి, కుళ్లాయి రెడ్డి, ధర్మారెడ్డి, కోశాధికారి మదన్‌మోహన్ నాయుడు, కార్యదర్శులుగా రమణ, రానా వెంకటేశ్వరి, జి.వెంకటయ్యలు ఎంపిక చేశారు.

ఒంటిమిట్ట మండల అధ్యక్షుడిగా గజ్జల శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులుగా గురుమోహన్‌రాజు, డీపీ లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శులుగా ఎం.నారాయణ రెడ్డి, ప్రమీల, వెంకటసుబ్బారెడ్డి, కోశాధికారిగా పి.శేషారెడ్డి, కార్యదర్శులుగా బారుల్లాబీ, సుజాత, అనుపుల్లయ్య, పెద్దగంగిరెడ్డిలను నియమించారు. మండల కమిటీల్లో సభ్యులను కూడా నియమించారు. కాగా నందలూరు మండలానికి వైఎస్సార్‌సీపీ కమిటీని నియమించాల్సి ఉంది.

ప్రజల జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలి

- నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిదాం
- రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి


కేక్ కటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి


మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి : 2024 నూతన ఏడాదిలో ప్రజల జీవితాలలో సుఖ శాంతులు వెల్లివిరియాలని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకుందామన్న శ్రీకాంత్‌రెడ్డి పిలుపు మేరకు సోమవారం నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు రాయచోటి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది రాయచోటి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధితో పరుగులు పెట్టిదామన్నారు. గత ఏడాది తీపి, చేదు సంఘటలను జ్ఞాపకాలుగా పెట్టుకుని కొత్త ఆశలతో అభివృద్ధి వైపు సాగుదామని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల క్యాలెండర్లు, డైరీలను ఆయన చేత ఆవిష్కరింపజేశారు. అలానే రాయచోటిలోని సాయినాధుని ఆలయంలో ఎమెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ముస్లిం మైనార్టీలు పవిత్ర మక్కా నుంచి తీసుకువచ్చిన జమ్ జమ్ నీటి ప్రసాదంను ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన నాయకులు, కార్యకర్తలకు అల్పాహారాన్ని ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు.

మండలి డిప్యూటీ చైర్‌పర్సన్, కలెక్టర్, ఎస్పీలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే..

జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, ఎస్పీ కృష్ణారావులకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానమ్‌ను ఆమె గృహంలో కలిసి విషెస్ చెప్పారు.

మహనీయులు శ్రీ కేవలానంద లక్ష్మణార్య

రామాపురం : మండల కేంద్రంలో వెలసిన శ్రీ కేవలానంద లక్ష్మణార్య స్వామిజీ ఎంతో మహనీయులు, మహిమాన్వితులని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం లక్ష్మణార్యస్వామిజీ ఆరాధనోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. మాట్లాడుతూ లక్ష్మణార్య స్వామిజీ మా ప్రాంతంలో ఉండడం అదృష్టమన్నారు. ఆరాధన ఉత్సవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు జెడ్పీటీసీ మాసన వెంకటరమణ, సింగిల్ విండో అధ్యక్షుడు పెద్దరెడ్డి, చిన్నరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం వేడుకల్లో తండ్రీకొడుకులు

మండలంలోని సుద్దమళ్ల గ్రామం యర్రమరెడ్డిగారిపల్లెలో స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి ఆశీస్సులను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పొందారు. అనంతరం గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు.

వేడుకల్లో పాల్గొన్న అజయ్‌రెడ్డి


శుభాకాంక్షలు తెలుపుతున్న యూత్ సభ్యులు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డికి సోమవారం వందలాది మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, యువజన నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్డివారిపల్లెలోని స్వగృహంలో జరిగిన వేడుకల్లో ఆయన కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. మండలంలోని పదహారు పంచాయతీల నుంచి ప్రజలు తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే ప్రభావతమ్మ, వైస్ ఎంపీపీ విజయ్ రెడ్డిలతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

2024 అందరికి ఆనంద సంవత్సరంగా నిలవాలి

ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు


నూతన సంవత్సర వేడుకల్లో ప్రభుత్వవిప్ కొరముట్ల

రైల్వేకోడూరు : నూతన సంవత్సరం పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆదివారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయం, లూథరన్ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్‌లు కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే పలువురు నాయకులు, అధికారులు, ప్రజలు ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొరముట్ల మాట్లాడుతూ ఈ ఏడాది నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. 2024 అందరికీ ఆనంద సంవత్సరం కావాలని, ప్రతి కుటుంబం సంతోషాలతో వెల్లివిరియాలని కోరారు. కొరముట్లను నాయకులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమనవర్మ, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు వైఎస్ అన్వర్ బాషా, కొరెడ్డి సిద్దయ్య, జెడ్పీటీసీ రత్నమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సుభిక్షతే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యం


సాయికిషోర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం


నందలూరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ మేడా


దేవనాథరెడ్డి, ఎంపీపీలతో నాయకులు, అధికారులు

నందలూరు(రాజంపేట) : ప్రజా సుభిక్షతే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని తెలియజేశారు. 2024 ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రజలందరూ సహకరించి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. నూతన సంవత్సరంలో ప్రజలు క్షేమంగా జీవించాలని ఎంపీపీ మేడా ఆకాంక్షించారు.

ఓబులవారిపల్లె : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పలు ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షులు సాయికిషోర్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఎంపీడీఓ విజయారావు పంచాయతీ కార్యదర్శులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

చిన్నమండెం : నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, ఎంపీపీ సుధామాధురిలు ఆకాంక్షించారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.


రాజంపేట: యోగీశ్వరరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

రాజంపేట : ప్రముఖ తెలుగు వాగ్గేయకారుడు జన్మస్థలి తాళ్లపాకలోని యోగి భవన్‌లో ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పీసీ యోగీశ్వరెడ్డి కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

లక్కిరెడ్డిపల్లె : నూతన ఏడాదిలో ప్రజలందరూ బాగుండాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జెడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు ఆకాంక్షించారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటరమణారెడ్డితోపాటు స్థానిక మండల స్థాయి అధికారులు ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, జెడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


సంబేపల్లె మండల కేంద్రంలో..

సంబేపల్లె : డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిదంబరరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు.